

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

బుధవారం 14-10-2026 పేజీలు : 16


## ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం..



**- వ్యక్తిపై కేసు నమోదు, అరెస్ట్ రిమాండ్**

**- తలమడుగు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన ఎస్ఐ డి రాధిక**

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13 ( విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగి నుంచి డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యక్తిపై తలమడుగు పోలీసులు కేసు నమోదు చేశారు.

14 పేజీలో...

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో టీపీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ భేటీ



విజన్ ఆంధ్రా హత్నూర : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ మంగళవారం న్యూఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి) అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధినేత ఖర్గేకు గాలి అనిల్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మరియు తెలంగాణలో పార్టీ సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు చేపడుతున్న చర్యలను అనిల్ కుమార్ ఎఐసిసి అధ్యక్షుడికి వివరించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని ఖర్గే ఈ సందర్భంగా సూచించారు.

## కూకట్‌పల్లిలో ఎండు గంజాయి పట్టివేత

### ఒకరి అరెస్ట్

**- జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ సమీపంలో ఎక్సైజ్ అధికారుల దాడి,**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో): కూకట్ పల్లిలోఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో 325 గ్రాముల ఎండు గంజాయితో పాటు ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ సమీపంలో ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో కవాడిగూడకు చెందిన మల్లెల శ్రవణ్‌కుమార్ గౌడ్ (27) పట్టుబడ్డాడు. అతని వద్ద నుంచి 325 గ్రాముల ఎండు గంజాయి, ఒక సెల్‌ఫోన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డిపి ఈ ఓ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ అధికారులు, ఏ ఈ ఎస్, పర్యవేక్షణలో ఎక్సైజ్ అధికారి పరిధిలోని అధికారులు, ఎక్సైజ్ పర్యవేక్షణలో కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ బృందం ఈ దాడి నిర్వహించింది. కూకట్‌పల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వై. నాగేందర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గుడిలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

**- మర్కుక్ పోలీసుల సమర్థవంతమైన చర్య**

**- ఎస్.ఐ, రూరల్ సీఐల అభినందించిన సీపీ రష్మి పెరుమాళ్**





గజ్వేల్ నియోజకవర్గం, 13 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న వరుస ఆలయ దొంగతనాల కేసులను మర్కుక్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. సమగ్ర దర్యాప్తు జరిపి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు గజ్వేల్ రూరల్ సీఐ రవి రాజు వెల్లడించారు. అరెస్ట్ అయిన నిందితులు నర్సాగల్ల నాగరాజు (31), తండ్రి: శంకరయ్య, నివాసం: తునికి ఖల్స, వర్గల్ మండలం. మొగుల్ల మల్లేశం (38), తండ్రి: వీరయ్య, నివాసం: తునికి ఖల్స, వర్గల్ మండలం. నిందితులను విచారించగా, వారు ఆలయాలలో దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు. వీరు గతంలో కూడా పలు ఆలయాలు, ఏటీఎంలు మరియు బహిరంగ ప్రదేశాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు. కేసును త్వరితగతిన ఛేదించిన గజ్వేల్ రూరల్ సీఐ రవి రాజు, మర్కుక్ ఎస్.ఐ యూనుస్ అహ్మద్ అలీలను సిపి రష్మి పెరుమాళ్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.



## అమ్మవారిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ అక్టోబర్13:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలోని 36వ డివిజన్ లో గల నాందేవ్ వాడలో అమ్మవారి మండపాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ ధాత్రిక రేవతి పరమేశ్వర్, మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా..

## అభివృద్ధే నా లక్ష్యం

- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌కు ఆహ్వానాలు, వినతులు
- మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు
- నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే

## సంజీవయ్య నగర్‌లో కమాన్ ఏర్పాటుకు మార్గం సుగమం!

- స్థానికుల విజ్ఞప్తికి స్పందించిన ట్రాఫిక్ అధికారులు
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎస్ఐ రమేష్
- ఉన్నతాధికారులతో చర్చించి ఎన్ఓసీ జారీ చేస్తామని హామీ
- భారీ వాహనాల రాకపోకల నియంత్రణతో ప్రమాదాల నివారణకు అవకాశం

9 పేజీలో...



# పద్మానగర్‌లో వైభవంగా బతుకమ్మ సంబరాలు!

- భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు, భవానీ భక్తులు
-ఉత్సాహభరితంగా సాగిన సంబరాలు..
విజయవంతంగా కార్యక్రమం

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర):పద్మానగర్ ఫేజ్-2లోని రోడ్ నంబర్ 20, భాగ్యలక్ష్మి నిలయంలో భతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు, భవానీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలను ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా పండుగ వాతావరణాన్ని నింపింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే భతుకమ్మ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అందరి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భూ లక్ష్మణ్, అనిల్ కుమార్, ఆదిత్య, రాము, సిద్ధు, గిరి, చందు, గణేష్, రెహాన్, సిరి, మున్నీ, జాను, గౌతమి, తేజ, ఝాన్సీ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# కరెంటు షాక్ సర్క్యూట్ తో దగ్ధమైన పూరి గుడిసె



చేగుంట అక్టోబర్ 13 విజన్ ఆంధ్ర : చేగుంట మండలం గొల్లపల్లి గ్రామంలోకావేటి మల్లేష్ తండ్రి బాలయ్య వారు ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా కరెంట్ పోలు నుండి ఇంట్లోకి వస్తున్న వైర్ ఒక్క సారి షార్ట్ సర్క్యూట్ అయి మంటలు రావడంతో మేలుక వచ్చిన కుటుంబ సభ్యులు ప్రాణ భయంతో బయటపడ్డారు.స్థానికులు నీళ్ల తో మంటలు అరపడం చేసిన మంటలు అదుపులోకి రాలేదు ఇంట్లో ఉన్న సామాగ్రి నిత్యవసర సరుకులు, బియ్యం, బట్టలు, దుస్తువులు, కొంత మేరకు ఆర్థిక నష్టం అప్పు తెచ్చుకున్న 50,000 నగదు కాలిపోయాయి తెలియజేశారు.కనీసం తినడానికి బియ్యం కూడా లేకుండా కాలిపోయాయి వేసుకోవడానికి బట్టలు కూడా లేవు మాకు ఎలాగైనా సహాయం అందించాలని ప్రభుత్వం ఆ కుటుంబానికి ఆర్థికంగా,మరియు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలని వారు కోరారు

# రైతు డిస్కంతో ఉచిత విద్యుత్‌కు ముప్పు!

- జీఓ 17తో రైతులకు నష్టమే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నా పట్టింపేదీ
- బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు రహీమొద్దీన్




దౌల్తాబాద్,అక్టోబర్ 13 ( విజన్ ఆంధ్ర) : రైతు డిస్కం ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ 17 పై బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు సయ్యద్ రహీమొద్దీన్ మండిపడ్డారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించాల్సిన ప్రభుత్వం. కొత్త డిస్కం ఏర్పాటుతో ఆ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నా పట్టించుకునే నాథుడే లేరని, విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త డిస్కం ఏర్పాటు చేస్తే రైతుల కష్టాలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు.

వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించడం ప్రభుత్వ బాధ్యత అని రహీమొద్దీన్ పేర్కొన్నారు. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాల్సింది పోయి, కొత్త విధానాలతో మరిన్ని సమస్యలు సృష్టించడం సరికాదన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినప్పుడు సకాలంలో మరమ్మతులు చేపట్టి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. రైతులకు ఉచిత విద్యుత్ పథకం యథావిధిగా కొనసాగుతుందనే భరోసాను ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాలు రైతులకు మేలు చేసేలా ఉండాలే తప్ప, వారి మీద అదనపు భారం మోపేలా ఉండకూడదని రహీమొద్దీన్ అన్నారు. జీఓ 17 అమలుతో ఉచిత విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా స్పష్టత ఇవ్వాలని కోరారు. రైతుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకొని, విద్యుత్ సరఫరా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మైనారిటీ కాంగ్రెస్ వైస్ చైర్మన్‌గా నయీమ్ నియామకం!

- నయీమ్‌కు వీఐపీ మానవ హక్కుల సంఘం వ్యవస్థాపకుడు మున్నా అభినందనలు
- మైనారిటీల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్ష
- కూకట్‌పల్లిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచన





కుత్బుల్లాపూర్, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర): కూకట్‌పల్లి నియోజకవర్గ మైనారిటీ కాంగ్రెస్ వైస్ చైర్మన్‌గా మహమ్మద్ నయీమ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వీఐపీ మానవ హక్కుల సంఘం వ్యవస్థాపకుడు, అంతర్జాతీయ మానవ హక్కుల కార్యకర్త, న్యాయ నిపుణుడు మున్నా నయీమ్‌కు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ఆయన విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అక్టోబర్ 9న జారీ చేసిన నియామక పత్రం ప్రకారం, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ ఇర్ఫాన్ ఆమోదంతో, మెడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా మైనారిటీ చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్ ఈ నియామకాన్ని చేపట్టారు. నియామకం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు పత్రంలో పేర్కొన్నారు. మూసాపేటలోని జనతానగర్‌కు చెందిన మహమ్మద్ నయీమ్ కూకట్‌పల్లి నియోజకవర్గంలో మైనారిటీ కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంతోపాటు, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తరించడం, ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి బాధ్యతలను నిర్వర్తించనున్నారు. పార్టీ సిద్ధాంతాలు, రాజ్యాంగ విలువలకు అనుగుణంగా పనిచేయాలని నియామక పత్రంలో సూచించారు. సీనియర్ నాయకుడు బండి రమేష్ మార్గదర్శకత్వంలో పనిచేస్తూ, నియోజకవర్గంలో మైనారిటీ కాంగ్రెస్ సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని నయీమ్‌కు సూచించారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ నాయకత్వంలో పార్టీ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ, నయీమ్ కొత్త బాధ్యతలను సేవాభావంతో స్వీకరించి, మైనారిటీల సంక్షేమం, యువత భాగస్వామ్యం, సామాజిక అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పార్టీకి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నయీమ్‌కు అభినందనలు తెలిపిన వారిలో కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ సమీ, యూత్ కాంగ్రెస్ నాయకుడు అవినాష్, మూసాపేట డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాజా, మహమ్మద్ గౌస్, మహమ్మద్ జుబేర్ తదితరులు ఉన్నారు. నూతన బాధ్యతల్లో నయీమ్ విజయవంతంగా రాణించి, నియోజకవర్గ ప్రజలకు సేవలందించాలని వారు ఆకాంక్షించారు.

# పౌరసరఫరాల శాఖ జిల్లా ఇన్‌చార్జ్ మేనేజర్‌గా జి. మనోజ్ కుమార్



మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర ): మహబూబాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖ ఇన్‌చార్జ్ మేనేజర్‌గా జి. మనోజ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేర శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సోమవారం ఉ త్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అదే కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ అకౌంట్స్ గా పనిచేస్తున్న మనోజ్ కుమార్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీకి పట్టుబడిన జిల్లా మేనేజర్ వాసంశెట్టి నర్సింహారావును సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్‌డెక్కర్ కారిడార్‌కు కేంద్రం ఆమోదం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో) ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ ఆమోదం తెలిపారు. మంగళవారం కేంద్ర మంత్రితో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం భేటీ అయి తెలంగాణలో కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులపై చర్చించారు. ఇందులోభాగంగా కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ శంకుస్థాపన ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. ఎన్‌హెచ్ 765పై ఎలివేటెడ్ కారిడార్ డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్‌లో నవంబర్ 19 నుంచి 22 వరకు జరగనున్న ఇండియన్ రోడ్ కాంగ్రెస్‌లో పాల్గొనాలని గడ్కరీని కోమటిరెడ్డి ఆహ్వానించారు.

# డ్రీమ్ వ్యూ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

## డ్రీమ్ వ్యూ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

డ్రీమ్ వ్యూ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో): డ్రీమ్ వ్యూ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యను కాలనీవాసులు టీపీసీసీ వైస్-ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీవాసుల సమస్యను పరిష్కరించేందుకు బండి రమేష్ సంబంధిత అధికారులతో మాట్లాడి, డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఈరోజు డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి

పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండి రమేష్ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని, కాలనీవాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యను అధికారుల సహకారంతో పరిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కిల్లారు శ్రీనివాస బాబు, కాలనీ



ప్రెసిడెంట్ తాకినేని రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని వినోద్ కుమార్, రామారావు, కోటారి వెంకట్, కొల్లి సత్యనారాయణ, సురేష్, రాంబాబు, రాజు, వెంకటేష్, జానారెడ్డి, చక్రధర్, అలాగే కాలనీవాసులు చలపతి, రాజు, రవీంద్ర, వర్మ, చందులి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జీహెచ్‌ఎంసీ అధికారులు డీజీఎం త్రినేత్ర రావు, హెచ్‌ఎండబ్ల్యూఎస్ మేనేజర్ మమత, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించినందుకు కాలనీవాసులు బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు మేస్త్రి నగర్‌లో డైరీ స్టోర్ ప్రారంభం!

### - ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): రోడ్డు మేస్త్రి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గోనిది డైరీ మిల్క్ స్టోర్‌ను కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టోర్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందిస్తూ వినియోగదారుల ఆదరణ పొందాలని, వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టోర్ నిర్వాహకులు సతీష్, కొండప్ప, డివిజన్



అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్, రఘు రెడ్డి, ఆసిఫ్, ఉదయ్, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం భవిష్యత్తులో నీటి కొరత

**ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో వ్యవసాయ రంగాన్ని అప్రమత్తం చేయడంతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు**




భూపాలపల్లి అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర ) జిల్లాలో వర్షపాతం పరిస్థితులు, పంటల సాగు విస్తీర్ణం, భూగర్భ జలాల లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగు, విత్తనాల సరఫరా, వ్యవసాయ, విద్యుత్తు, మంచినీటి తదితర రంగాలపై ఎల్‌నినో ప్రభావం తదితర అంశాలపై కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

గత సీజన్‌తో పోలిస్తే ప్రస్తుత సీజన్‌లో జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదైనట్లు వివరించారు. ఎల్ నినో వల్ల భూగర్భ జలాలు, చెరువులు, ఇతర నీటి వనరులపై ప్రభావం పడే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి సంబంధిత శాఖలు సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు వరి సాగుపైనే ఆధారపడకుండా కంది, మొక్కజొన్న, పెసలు, మినుములు, శనగ, వేరుశనగ, సోయాబీన్, జొన్న, సజ్జ తదితర పప్పుధాన్యాలు, నూనెగింజలు మరియు చిరుధాన్యాల సాగు వైపు మళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. పంటల సాగులో వైవిధ్యీకరణ ద్వారా తక్కువ నీటి వినియోగంతో మెరుగైన ఆదాయం పొందే అవకాశాలను రైతులకు వివరించాలన్నారు.

వరి సాగు వల్ల కలిగే లాభనష్టాలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాలు, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మద్దతు ధరలపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు అవసరమైన విత్తనాల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. కంది, పెసర, మినుము, శనగ, వేరుశనగ, సోయాబీన్, జొన్న, సజ్జ తదితర పంటల విత్తనాలకు సంబంధించి సబ్సిడీ వివరాలతో కూడిన సమగ్ర ప్రొఫార్మాను సిద్ధం చేయాలన్నారు.

మండలాలు, గ్రామాల వారీగా రైతుల నుంచి విత్తనాల డిమాండ్‌ను సేకరించి, అవసరమైన విత్తనాల కొరకు ప్రతిపాదనలను తక్షణమే సమర్పించాలని సూచించారు.

జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో అమలు చేయాల్సిన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రాబోయే రెండు రోజుల్లోగా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, నీటిపారుదల తదితర శాఖలు తమ పరిధిలోని పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన చర్యలతో నివేదికలు అందించాలన్నారు.

వ్యవసాయ శాఖ నోడల్ శాఖగా వ్యవహరిస్తూ అన్ని సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించాలని స్పష్టం చేశారు. గ్రామ, మండల స్థాయి అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఏయే పంటలను కొనుగోలు చేస్తారు, వాటికి వర్తించే మద్దతు ధరలు, కొనుగోలు విధానం తదితర అంశాలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. వ్యవసాయంతో పాటు నీటిపారుదల, భూగర్భ జలాలు, విద్యుత్, ఉద్యానవన, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలపై ప్రభావాన్ని అంచనా వేసి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వేసవిలో.మంచినీటి సమస్య రాకుండా సమ్మర్ యాక్షన్ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. రబీ సాగు కంటే ముందునుండే పంటల సాగుపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, వ్యవసాయ, ఉద్యానవన, విద్యుత్తు, మున్సిపల్ కమిషనర్, జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, నీటిపారుదల డివిజన్ ఈఈలు, డీఆర్‌డీఓ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ ఆదేశాలు బేఖాతరు..

**- పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం!!**

**- ప్రజావాణి ఫిర్యాదుకూ దిక్కులేదు.. చర్యలు తీసుకునేదెప్పుడు?**

**- ఫిర్యాదు చేసి 15రోజులు గడుస్తున్న వైనం**

కుకునూరుపల్లి, అక్టోబర్ 13,విజన్ ఆంధ్ర :

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుపై ఎంపీడీఓ ఆదేశించినా కుకునూరుపల్లి పంచాయతీ కార్యదర్శిలో ఏమాత్రం చలనం కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇళ్ల మధ్యన గొర్ల దొడ్డి ఉందని స్థానికులు 15రోజుల కింద ఎంపీడీఓ కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ను పరిశీలించిన ఎంపీడీఓ కుకునూరుపల్లి పంచాయతీ కార్యదర్శికి పంచాయతీ రాజ్ చట్టం 2018ప్రకారం 88(1)కింద తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేసినట్లు సమాచారం. అయినప్పటికీ కార్యదర్శి చర్యలు తీసుకోవడం లేదని, గొర్లదొడ్డి తోని దుర్వాసన వస్తుందని, వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారి ఆదేశాలకే స్పందన లేకపోతే ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేదెలా? ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారి నిర్లక్ష్యం వహిస్తే బాధ్యత ఎవరిది? ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారా అన్నది వేచి చూడాలి.

# గుండా మల్లేష్ వర్ధంతి సభ

## ప్రజా ఉద్యమాల నేత గుండా మల్లేష్

## గుండా మల్లేష్ సేవలు చిరస్మరణీయం




బెల్లంపల్లి అక్టోబర్ 13 విజన్ ఆంధ్ర : అమరజీవి, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుండా మల్లేష్ 6వ వర్ధంతిని పురస్కరించుకుని సీపీఐ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం నివాళు లర్పించారు. పట్టణంలోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద ఉన్న గుండా మల్లేష్ విగ్రహానికి, సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి సభ నిర్వహించారు. పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణు శంకర్, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుండా మల్లేష్ పేదల సమస్యల పరిష్కారం, భూమిలేని నిరుపేదలకు భూమి పంపిణీ, లాకప్ డెత్‌లకు వ్యతిరేకంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. సింగరేణి ఉద్యోగాన్ని వదిలి కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చిన ఆయన ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు, బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేశారని గుర్తుచేశారు. బెల్లంపల్లి బస్టాండ్ నిర్మాణంతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి, తుమ్మిడిహట్టి ప్రాజెక్టు సాధన కోసం శాసనసభలో గళమెత్తారని పేర్కొన్నారు. ఆయన నిస్వార్థ ప్రజాసేవ, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఆశయాల సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గుండా మల్లేష్ సతీమణి గుండా సరోజన, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నరసయ్య, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బొల్లం సోని, బీకేఎంయూ జిల్లా కార్యదర్శి గుండా చంద్రమణిక్యం, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మేకల రాజేశం, డీఆర్ శ్రీధర్, రత్నం రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## కంకాళీమాత నూతన ఆలయానికి శంకుస్థాపన

**– రాథోడ్ కుటుంబ ఐక్యతపై గ్రామస్తుల హర్షం**



ముధోల్ : అక్టోబర్ 13 : విజన్ ఆంధ్ర : ముధోల్ మండలం విట్టొలి తండాలో శ్రీ కంకాళీమాత నూతన ఆలయ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన పూజలు నిర్వహించారు. రాథోడ్ కుటుంబానికి చెందిన కాట్రోత్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కారోబారి నరేష్, సర్పంచ్ కాంతారావు పాల్గొన్నారు.ప్రతి సంవత్సరం దసరా సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించే సంప్రదాయంలో భాగంగా, కుటుంబ సభ్యులంతా కలిసి నూతన ఆలయ నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు. తండా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు. కుటుంబ సభ్యుల ఐక్యతపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## దుర్గాదేవి ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

**- మూడో రోజు చంద్రఘంట అవతారంలో అమ్మవారి దర్శనం**



ముధోల్, అక్టోబర్ 13: విజన్ ఆంధ్ర : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవార్లకు భక్తులు ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ పరాశక్తి దుర్గామాత ఆలయంలో ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో హారతి కార్యక్రమం నిర్వహించారు.

నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు అమ్మవారు చంద్రఘంట అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళహారతులు సమర్పించారు. తమ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.అనంతరం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు దుర్గామాత కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## గాయత్రీ అలంకారంలో భద్రకాళి అమ్మవారు

భీమదేవరపల్లి అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు అమ్మవారు గాయత్రీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

ముందుగా గణపతి పూజ, శైవశుద్ధి పుణ్యాహవాచనం, సర్వతోభద్ర మండల ఆవాహన, చతుఃషష్టి ఉపచార పూజలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న కూరెళ్లి శ్రీనివాస్ రెడ్డి..

### ఉపముఖ్యమంత్రి భట్టి చేతుల మీదుగా ప్రధానం




కుకునూరుపల్లి, అక్టోబర్ 13,విజన్ ఆంధ్ర : జీ తెలుగు న్యూస్ వారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన గురు వందన 2026రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నుండి కుకునూరుపల్లి మండల పిఆర్టీయూ అధ్యక్షులు, కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్లి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారిని ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డికి అవార్డు లభించడం పట్ల ఉపాధ్యాయ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతుంది. ఈ గౌరవంతో సిద్దిపేట జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటెల రాజేందర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, పిఆర్టీయూ నాయకులు వంగ మహేందర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి తదితరులు హాజరయ్యారు.




# సీఈఐఆర్ ద్వారా 115 సెల్‌ఫోన్ల రికవరీ

నిర్మల్ : అక్టోబర్ 13 : విజన్ ఆంధ్ర : సీఈఐఆర్ పోర్టల్ ద్వారా నిర్మల్ జిల్లా పోలీసులు రూ.13.80 లక్షల విలువైన 115 సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 2,492 ఫోన్లను రికవరీ చేసినట్లు ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని, పాత ఫోన్లు కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫోన్ల రికవరీలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీఅభినందించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి. ఉపేందర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు గుండా మల్లేష్



కోసం కామ్రేడ్ గుండా మల్లేష్ నిరంతరం పోరాడారని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ గుర్తు చేశారు. మంగళవారం స్థానిక రామకృష్ణాపూర్ సీపీఐ పార్టీ కార్యాలయంలో మల్లేష్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన జోహార్లు అర్పించారు. కౌన్సిలర్లు సాంబయ్య, శంకరయ్య,ముని, సత్యనారాయణ, గోపి, పోలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవి అవతారంలో దుర్గామాత

## – అమ్మవారిని దర్శించుకున్న కౌన్సిలర్ దంపతులు

బెల్లంపల్లి అక్టోబర్ 13 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లిపట్టణంలోని 3వ వార్డు రవీంద్రనగర్‌లో కొలువుదీరిన దుర్గామాత మంగళవారం అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా 3వ వార్డు కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్‌కుమార్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్డు ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# అన్నపూర్ణాదేవిగా అమ్మవారి అలంకరణ

## - వైభవంగా శరన్నవరాత్రి మూడో రోజు పూజలు

నల్లబెల్లి, అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర): శ్రీ వాగ్దేవి యువజన కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం మూడో రోజు అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు ఆచార్య గణేష్ శర్మ ఆధ్వర్యంలో ధూప, దీప, నైవేద్యాలతో అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని భక్తులు ప్రార్థించారు. ఈ పూజా కార్యక్రమంలో కడియాల సిరి--ప్రవీణ్ కుమార్ దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వాగ్దేవి కళా సంస్థ గౌరవ అధ్యక్షుడు సామల వీరన్న, అధ్యక్షుడు రఘుశాల ప్రదీప్, మాజీ అధ్యక్షుడు ఉడత భాస్కర్, ప్రధాన కార్యదర్శి



ఉడుత దినేష్, కోశాధికారి చింత వెంకన్న, రంజిత్, కోటిలింగాచారి, జై కిషోర్, మాలధారణ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి.

# శివంపేటలో గ్రామంలో ఘనంగా అన్నపూర్ణ దేవి నవరాత్రి పూజ ఉత్సవాలు

## అన్నపూర్ణ దేవిని దర్శించుకున్న దాత దంపతులు లక్ష్మి సంధ్యారెడ్డి, లక్ష్మి నరసింహారెడ్డి

చౌటకూర్ అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర ):- చౌటకూర్ మండల పరిధిలోని శివంపేట గ్రామంలో హనుమాన్ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి అన్నప్రసాద దాతలుగా వ్యవహరించిన లక్ష్మి సంధ్యారెడ్డి, లక్ష్మి నరసింహారెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదం అందించే కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హనుమాన్ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అన్నపూర్ణ



దేవి అనుగ్రహంతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం నిర్వహించడం ద్వారా భక్తులకు సేవ చేసే అవకాశం లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, ఎంపీటీసీ బి కిరణ్ గౌడ్, పుట్టి ఆంజనేయులు, దేవుని శ్రీకాంత్, దేవుని సాయి సుజన్, ఉదయ్, జగ్గంపేట రాజు,శ్రీనివాస్ రెడ్డి,వినోద్,భవాని మాత మాల భక్తులు, యువకులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు బతుకమ్మ సందర్భంగా నిత్యవసర వస్తువులు రెండు జతల బట్టలు పంపిణీ

## - పందిల్ల గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ప్రమాద భీమా

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 13 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం రోజున గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల కొరకు నిత్యవసర వస్తువుల పంపిణీతో పాటు ప్రమాద భీమా( ఇన్సూరెన్స్) ధ్రువపత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ సందర్భంగా కార్మికులకు అందరికీ కూడా రెండు జతల బట్టలను అందజేశారు. అనంతరం సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గ్రామంలో బతుకమ్మ పండుగ అందరూ సంతోషంగా జరుపుకోవాలని అందుకే పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలు కూడా ఆనందంగా పండుగలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పందిల్ల గ్రామపంచాయతీ



పాలకవర్గం పంచాయతీ సెక్రెటరీ సిబ్బంది పాజిటివ్ కార్లు తదితరు పాల్గొన్నారు.

## శ్రీలంక అంతర్జాతీయ కరాటే పోటీలకు టీమ్ కోచ్‌గా మాడుగుల ప్రవీణ్

భీమదేవరపల్లి అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన మాడుగుల ప్రవీణ్‌కు అరుదైన అవకాశం లభించింది. శ్రీలంకలోని వెన్నప్పువ్వ నగరంలో ఈ నెల 17, 18 తేదీల్లో జరగనున్న అంతర్జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆయన టీమ్ కోచ్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు గ్రామ, మండల నాయకులు మాడుగుల ప్రవీణ్‌ను అభినందించారు. అంతర్జాతీయ స్థాయి పోటీలకు టీమ్ కోచ్‌గా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో చౌటకుంటలోకి గోదావరి జలాలు

### -16ఎల్ కాలువ ద్వారా చెరువులోకి నీరు..
### -వరి పంటలను కాపాడేందుకు చర్యలు



లింగాల గణపురం అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారి చొరవతో నెల్లుట్ల గ్రామంలోని రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా, వరి పంటలు ఎండిపోకుండా గోదావరి జలాలను 16ఎల్ కాలువ ద్వారా చౌటకుంటలోకి మళ్లించి నింపే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. పంటలకు అవసరమైన నీటిని అందించడం ద్వారా రైతులకు ఊరట కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పటేల్‌గూడెం సర్పంచ్ పొన్నాల బుచ్చిరెడ్డి, నెల్లుట్ల ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డు సభ్యులు బొజ్జం సునీత ప్రభాకర్, తాండ్ర భరత్, గోతుకుల రవి, నాయకులు చిట్ల తిరుమలరెడ్డి, పెంతల సోమయ్య, బోయిని వెంకటేష్, ఎడ్ల నగేష్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పందిల్ల వ్యవసాయ క్లస్టర్ ఏఈఓపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు

### సబ్సిడీ పై ప్రభుత్వం అందిస్తున్న వేరుశనగ విత్తనాల సమాచారం ఇవ్వలేదని రైతుల ఆరోపణ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 13 : ఎల్ నీఓ ప్రభావంతో సరైన వర్షపాతం లేక ఆరుతడి పంటలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం రాయితీపై వేరుశన విత్తనాలు పంపిణీ చేశారు.ఈ విషయంపై రైతులకు వ్యవసాయ అధికారులు కనీసం సమాచారం ఇవ్వలేదని పందిల్ల పొట్లపల్లి గ్రామాల రైతులు వాపోతున్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పందిల్ల,పొట్లపల్లి, కుచనపల్లి, మాలపల్లి, గ్రామాల రైతులకు ప్రభుత్వం నుంచి రాయితీపై వచ్చే విత్తనాలు ఎరువులపై సరైన సమాచారం ఇవ్వకుండా చరవాణిలో అందుబాటులో లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్న పందిల్ల క్లస్టర్ ఏఈఓను తొలగించి మరొకరిని నియమించాలనికోరుతూ పొట్లపల్లి గ్రామ రైతులు సోమవారం రోజున సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో రైతులతో సంతకాలు సేకరించి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. సంబంధి శాఖ అధికారులకు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్యాంసుందర్ గౌడ్ తెలిపారు.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి అక్టోబర్ 13 విజన్ ఆంధ్ర :బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీ 1వ వార్డులో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పెంచాల రమేష్, కార్తీక్, సాయికిరణ్, రాజేంద్ర ప్రసాద్, కొయ్యడ సంజయ్ తదితరులు ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్న దుర్గం చిన్నయ్య లోకకల్యాణం కోసం ప్రార్థించారు.

ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన స్వయంగా భక్తులకు ప్రసాదం వడ్డించారు. అమ్మవారి కృపతో బెల్లంపల్లి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్ఎస్ నాయకులు ఏలూరి వెంకటేష్, శ్రావణ్, ఈట రాకేష్, ఖలీం, సుందర్ రావు, దాగం చరణ్ తదితరులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి చెరువులో పడి మృతి

## గొడుగుపల్లి గ్రామంలో విషాదం

### - ఆదివారం వెళ్లి.. మంగళవారం విగతజీవిగా
### - గర్భిణి భార్య, కుమారుడిని వదిలి వెళ్లిన కుటుంబ పెద్ద

దౌల్తాబాద్,అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర): చేపల వేటకు వెళ్లిన వ్యక్తి చెరువులో మృతదేహంగా కనిపించిన ఘటన దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో విషాదం నింపింది. గ్రామానికి చెందిన చంద సిద్ధిరాములు ఆదివారం చేపల వేటకు వెళ్లగా, మంగళవారం తెల్లవారుజామున చెరువులో మృతదేహమై కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని చెరువులో నుంచి బయటకు తీశారు. సిద్ధిరాములు చెరువులో ఏ విధంగా మృతి చెందాడనే విషయం తెలియాల్సి ఉంది. చేపల వేటకు వెళ్లిన ఆయన తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు? ప్రమాదవశాత్తూ చెరువులో మునిగి మృతి చెంది ఉంటాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, మరణానికి గల కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. మృతుడికి ఓ కుమారుడు ఉ



ండగా, భార్య ప్రస్తుతం గర్భవతిగా ఉంది. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై గంగాధర అరుణ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

### రైతులకు సూచించిన DRDA భాస్కర్.. నెల్లుట్లలో వీబీ జీ రామ్ జీ పనుల పరిశీలన

లింగాల గణపురం అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నెల్లుట్ల గ్రామంలో చేపడుతున్న వీబీ జీ రామ్ జీ పనులను ఐ=ణా భాస్కర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయాలని సూచించారు.

వరి పంటలపై మాత్రమే ఆధారపడకుండా, నీటి లభ్యతను బట్టి కూరగాయలు, పప్పుదినుసుల వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి మెరుగైన ఆదాయం పొందాలని, తద్వారా కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, ఎంపీడీఓ శివశంకర్, ఈసీ సతీష్, టీఏ కనకయ్య, ఉపసర్పంచ్ దామెర కావ్య



ప్రభాకర్, వార్డు సభ్యురాలు బొజ్జం సునీత ప్రభాకర్, నాయకులు జెగ్గం అశోక్, యేనగందుల భాస్కర్, కారోబార్ చెరుకు అజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ నల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశు భ్రత అందరి బాధ్యత

మందమర్రి, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : పరిసరాల పరిశుభ్రత అందరూ బాధ్యతగా తీసుకోవాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ అన్నారు. మంగళవారం ఏరియాలోని కేకే 2 బంగ్లా ప్రాంగణంలో నిర్వహించిన స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమంలో శ్రమదానం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలను,పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉన్నత అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు

# కోతుల నుండి తమను రక్షించాలని మున్సిపల్ అధికారులకు చిన్న పిల్లల వినతి

**- పట్టణ ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారులు పాలకవర్గం పట్టించుకోవడం లేదు**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 13 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కోతుల బెడద కుక్కల బెడద విపరీతంగా పెరిగిందని కోతులతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని కోతులు దాడులు చేస్తున్నాయని ఇంట్లో సామాగ్రి నిత్యవసర వస్తువులు ఎత్తుకుపోతున్నాయని, ఎన్నోసార్లు దాడులతో కాళ్లు చేతులు విరిగి ఆస్పత్రిపాలు అయ్యామని పట్టణ ప్రజలు ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు పాలకవర్గానికి మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపానపోలేదు.కనీసం దసరా సెలవులకు కాలనీలో పిల్లలు సరదాగా ఇండ్లలో గడుపుదామని హాస్టళ్ల నుండి ఇంటికి వస్తే కోతులతో విపరీత బాధలు నరకం అనుభవిస్తున్నారని చిన్నపిల్లలు సైతం అధికారులకు, పాలకవర్గానికి మొరపెట్టుకుని పరిస్థితి వచ్చింది.ఈ సందర్భంగా టీచర్స్ కాలనీ లో ఉంటున్న చిన్నపిల్లలు, విద్యార్థులు తమను కోతుల నుండి కాపాడాలని మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నారు. అనంతరం పిల్లలు మాట్లాడుతూ తాము ఇంట్లో నుండి బయటికి వెళ్లామంటే కోతులు తమపై దాడి చేస్తున్నాయని, పాఠశాలలకు వెళుతుంటే స్కూల్ బ్యాగ్ ను చూసి తమ వెంట పడుతున్నాయని,దసరా సెలవుల్లో కూడా బయటకు వచ్చి ఆడుకోలేకపోతున్నామని, నడుచుకుంటూ వెళ్తుంటే తమపై దాడులు చేస్తున్నాయని, టీచర్స్ కాలనీలో కోతుల బెడద విపరీతంగా పెరిగిందని కోతుల భారీ నుండి కాపాడాలని కాలనీలో ఉన్న చిన్న పిల్లలు మున్సిపల్ అధికారులను వేడుకున్నారు.కాలనీలో ఉన్న కోతులను వెంటనే పట్టించాలని హుస్నాబాద్ మున్సిపల్ అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఇది ఒక్క టీచర్స్ కాలనీ చిన్నపిల్లల సమస్య కాదు హుస్నాబాద్ పట్టణంలో కోతులు విపరీతంగా పట్టణ ప్రజల్ని భయప్రాంతులకు గురి చేస్తున్నాయని దాడులు చేస్తున్నాయని ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు పట్టణ ప్రజలు విన్నపించిన పాలకవర్గం అధికారులు పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా చిన్న పిల్లల వినతి పత్రంతో అధికారులు పాలకవర్గం స్పందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# బతుకమ్మ ఆడితే తప్పా.... ప్రశ్నిస్తే బెదిరింపులా?

**- బాలాజీనగర్ కాలనీవాసి డీఏస్పీ బొమ్మినేని శ్రీరామ్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు..**

**- బతుకమ్మ వేడుకలపై వివాదం.. పోలీసుల తీరుపై మహిళల ఆగ్రహం!**

**- అర్ధరాత్రి వరకు ఫిర్యాదుదారుల నిరీక్షణ**

**- పోలీస్‌స్టేషన్‌లోనూ వేధింపులంటూ మహిళల ఆవేదన**

**- వివరణ కోసం ఫోన్ చేసిన విలేకరులకు స్పందన కరువు..**

**- మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామన్న కాలనీవాసులు**




మేడ్చల్ జిల్లా/బోడుప్పల్,అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాల్సిన వేళ.. కొర్రెముల బాలాజీనగర్ కాలనీలో మాత్రం వివాదానికి దారి తీసిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.కమ్యూనిటీ హాల్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలను అడ్డుకోవడంతోపాటు,అధికార బలంతో తమను బెదిరింపులకు గురిచేశారని కాలనీవాసిపక డీఏస్పీ బొమ్మినేని శ్రీరామ్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన మహిళలకు అక్కడా ఇబ్బందులు ఎదురయ్యాయని,డీఏస్పీని స్టేషన్‌లో కూర్చోబెట్టి పోలీసులు తమను వేధించారని కాలనీవాసులు ఆరోపించారు. రాత్రి 9 గంటలకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన తమను అర్ధరాత్రి 12 గంటల వరకు నిరీక్షించేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు రక్షణ కల్పించాల్సిన వ్యవస్థపైనే ఇలాంటి ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు,ఈ ఆరోపణలపై వివరణ కోరేందుకు విలేకరులు డీఏస్పీని చరవాణి ద్వారా సంప్రదించగా, ఆయన ఫోన్ ఎత్తలేదని తెలిపారు. దీంతో ఈ వ్యవహారంపై పోలీసు శాఖ అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది.ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్థపై ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని విస్మరించకుండా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచడం ఉన్నతాధికారుల బాధ్యత. బతుకమ్మ వేడుకల వివాదం, మహిళల ఫిర్యాదుల స్వీకరణలో జాప్యం జరిగిందనే ఆరోపణలు, బెదిరింపులపై ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై పోలీసు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారని వేచి చూడాలి.ఈ సమావేశంలో కాలనీ అధ్యక్షులు బొల్ల సుదీర్ రెడ్డి, సిద్ధార్థ, మారుతీ, దేవేందర్ రెడ్డి, రవి, సతీష్, లింగచారి,రమణ,వెంకటేశ్వర్ల,రాకేష్ రెడ్డి,సతీష్ రెడ్డి,రజిని,స్రవంతి, హరిత, కళ్యాణి,స బిత,లక్ష్మి,భాగ్య, తేజశ్విని, పద్మ,మాదవి, తేజ, మమత, మానస, సుప్రద,మంజుల, లత, అనూష, స్వాతి,సునీత,తిరుపతమ్మ పాల్గొన్నారు.

**బతుకమ్మ వేడుకలను అడ్డుకున్నారంటూ ఆరోపణలు!**

కొర్రెముల బాలాజీనగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ వద్ద మహిళలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆడుకుంటున్న సమయంలో డీసీపీ బొమ్మినేని శ్రీరామ్‌రెడ్డి 100కు ఫోన్ చేసి పోలీసులను రప్పించారని, పెట్రోలింగ్ సిబ్బందితో వేడుకలను అడ్డుకున్నారని కాలనీవాసులు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించుకోవాలని ప్రోత్సహిస్తున్న తరుణంలో తమ కాలనీలో మాత్రం పండుగ జరుపుకోవడానికి అడ్డంకులు ఎదురవడం ఏమిటని మహిళలు ప్రశ్నించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే పండుగలో పాల్గొనడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఫిర్యాదు చేసేందుకు వెళ్తే అర్ధరాత్రి వరకు నిరీక్షణ!**

బతుకమ్మ వేడుకలను అడ్డుకున్న ఘటనపై ఫిర్యాదు చేసేందుకు కాలనీవాసులు రాత్రి సుమారు 9 గంటలకు పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినట్లు తెలిపారు. అక్కడ విధుల్లో ఉన్న పోలీసులు తమ సమస్యను వినకుండా, "తాగి బతుకమ్మ ఆడుతారా?" అంటూ దుర్భాషలాడారని ఆరోపించారు. అంతేకాకుండా, స్టేషన్‌లో డీఏస్పీని కూర్చోబెట్టి తమను ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు. ఫిర్యాదును స్వీకరించకుండా అర్ధరాత్రి 12 గంటల వరకు స్టేషన్ బయటే వేచి ఉండేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాల్సిన పోలీస్‌స్టేషన్‌లోనే ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యాయని వారు వాపోయారు.

**ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించారంటూ ఫిర్యాదులో ప్రస్తావన!**

గతంలో వినాయక చవితి సందర్భంగా కూడా కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని మహిళలు ఆరోపించారు. తమ సమస్యలను వివరించేందుకు కాలనీ అధ్యక్షుడు బొమ్మినేని శ్రీరామ్‌రెడ్డి ఇంటికి వెళ్లినప్పుడు ఆయన దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. పోలీసులతో పెట్టుకుంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని,ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించినట్లు ఆరోపించారు. ఈ ఆరోపణలు తీవ్ర స్వభావం కలిగినవి కావడంతో వాటిపై నిష్పక్షపాత విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

**డీఏస్పీ వివరణ కోసం విలేకరుల ప్రయత్నం**

కాలనీవాసులు చేసిన ఆరోపణలపై సంబంధిత పోలీసు అధికారి వివరణ తెలుసుకునేందుకు విలేకరులు డీఏస్పీని చరవాణి ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన ఫోన్ ఎత్తకపోవడంతో వివరణ అందలేదని విలేకరులు తెలిపారు. ఈ నేపథ్యంలో కాలనీవాసుల ఆరోపణలపై పోలీసు శాఖ అధికారికంగా స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల వివరణను కూడా తీసుకుని, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించిన తర్వాతే పూర్తి వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**కమిషనర్ జోక్యం చేసుకుంటారా?**

కాలనీవాసులు ఈ వ్యవహారంపై మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసి, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. డయల్ 100 కాల్ వివరాలు, పెట్రోలింగ్ సిబ్బంది విధుల రికార్డులు, పోలీస్‌స్టేషన్ సీసీటీవీ దృశ్యాలను పరిశీలించి సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నారు.

**సమస్యను పరిష్కరిస్తాం: మేడిపల్లి ఏసీపీ మోహన్ కుమార్**

బాలాజీనగర్ కాలనీలో బతుకమ్మ వేడుకల సందర్భంగా చోటుచేసుకున్న వివాదం, మహిళలు చేసిన ఆరోపణలు తన దృష్టికి వచ్చాయని ఏసీపీ మోహన్ కుమార్ తెలిపారు.ఈ సమస్యను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.దీంతో ఈ వ్యవహారంపై పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# అనుమతుల్లేకుండానే అక్రమ నిర్మాణం?



## - అనుమతులపై విచారణ చేపట్టాలని స్థానికుల విజ్ఞప్తి

దౌల్తాబాద్,అక్టోబర్ 13( విజన్ ఆంధ్ర): పట్టణంలోని గజ్వేల్ ఆర్అండ్బీ రోడ్డును ఆనుకొని కోళ్ల పెంపకం కోసం షెడ్డు నిర్మించిన అంశం చర్చనీయాంశంగా మారింది. నిర్మాణానికి గ్రామ పంచాయతీ అనుమతులు ఉన్నాయా? నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలపై స్పష్టత లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణంపై సందేహాలు వ్యక్తమవుతున్నా సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, నిబంధనల ఉల్లంఘన ఉంటే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కమ్యూనిటీ బతుకమ్మ పై ముద్గల్ లో పోలీసుల అవగాహన

ముధోల్:13అక్టోబర్(విజన్ ఆంధ్ర): బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కమ్యూనిటీ బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం ముధోల్ మండలంలోని ముద్గల్ గ్రామంలో కొనసాగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో ఎస్సై పాల్గొని దుర్గాదేవికి ప్రత్యేక పూజలను చేసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని పిల్లలకు వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని, నిబంధన లు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్య లు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.యువత చెడు అలవా ట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై శ్రద్ధ వహిం చాలని కోరారు. గంజాయి విక్రయా లు లేదా వినియోగానికి సంబం ధించిన సమాచారం తెలిసినట్లయి తే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం ఎస్సై బిట్ల



పెర్సిస్ ను సర్పంచ్ మేకల అనురాధ – గణపతి, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# లోకారి-కె పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలి!

**- విద్యార్థుల చదువుకు ఆటంకం.. వెంటనే టీచర్లను నియమించాలి**

**- అధికారులకు ఏఎస్‌యూ నాయకుల వినతి**

గాదిగూడ:మండలంలోని లోకారి-కె గ్రామ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను వెంటనే పరిష్కరించాలని ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ (ఏఎస్‌యూ) నాయకులు డిమాండ్ చేశారు.పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడంతో బోధనకు ఆటంకం కలుగుతోందని వారు పేర్కొన్నారు.గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు దెబ్బతినకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థుల



భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని లోకారి-కె ఎంపీపీఎస్‌లో తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలని ఏఎస్‌యూ నాయకులు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్‌యూ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పెందూర్ సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెందూర్ దేవదాస్, గాదిగూడ మండల అధ్యక్షుడు మడావి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ చేసిన సీఈఓ జ్ఞానేశ్వర్ పదవి నుంచి తప్పుకోవాల్సిందే

**- బిఆర్ఎస్ హయంలో కొండపోచమ్మ మల్లన్న సాగర్ పూర్తయ్యాయి గాని గౌరవెల్లి పూర్తి చేయలేదు**

**- పంటలు ఎండుతున్నాయి రైతాంగానికి కరెంటు అందించాలి**

**- రాష్ట్రంలో కరువు నేలకొంది కేంద్రానికి నివేదికలు పంపించి రైతాంగాన్ని ఆదుకోవాలి**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సీనియర్ సిపిఐ నాయకులు చాడ వెంకటరెడ్డి**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 13 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో అనబేరి సింగిరెడ్డి సిపిఐభవన్ మంగళవారం రోజున మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చాడ మాట్లాడుతూ దేశం ప్రజాస్వామ్యంలో ప్రజలు అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటున్నారని,ఓటు చోరీచేసిన దేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఓట్ల చోరీతో దాదాపు 13 కోట్ల ఓట్లు తొలగించాలని ఆరోపించారు. సర్ ని తొలగించాల్సిందే అన్నారు. ఓట్ల చోరీ జరిగి ఢిల్లీలో రెండు నెలలుగా ఈ నాలుగైదు రోజుల పెద్ద ఎత్తున ప్రధాన ఎలక్షన్ కమిషనర్ ని తొలగించాలని ధర్నాలు ఉద్యమాలు జరుగుతుంటే, దాదాపు 30 వేల మంది పోలీసులను పెట్టి ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నారని,రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తున్నారని కేంద్రం పట్టించుకోవడంలేదని అన్నారు.చివరకు జంతర్ బంపర్ కూడా ఎత్తివేసే పరిస్థితికి నరేంద్ర మోడీ




దిగజారిండన్నారు.సుప్రీం కోర్టు సైతం హెచ్చరించిన పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్న ప్రధాని మోడీ మాత్రం రోమో నగరం తగలబడుతుటే ఫిడెలు వాయించుకుంటూ కూర్చుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఎలక్షన్ ప్రధాన కమిషనర్ ని తొలగించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాల నివేదికలు తెప్పించి కేంద్రానికి పంపాలని రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.నిరంతరంగా 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కనీసం ఆరు, ఏడు గంటలు కరెంటు ఇవ్వలేకపోతుందని పంటలు ఎండిపోతున్నాయని వెంటనే రైతులకు కరెంటు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.1980 నుంచి ఎన్నో ఉద్యమాలు చేసి వరద కాలువ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతానికి త్రాగునీరు సాగునీరు అందించాలని సిపిఐ ఎన్నో పోరాటాలు చేసిందని ఉద్యమ ఫలితం వల్ల గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టులు వచ్చాయని కానీ ప్రభుత్వాలు మారుతున్న ప్రాజెక్టులు మాత్రం ఈ ప్రాంతంలో పూర్తి కావడం లేదన్నారు.కుర్చీ వేసుకుని గండిపల్లి గౌరవెల్లి పూర్తి చేస్తానన్న కేసీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టు ఎత్తు పెంచారు గాని పూర్తి చేయలేదని విమర్శించారు. కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టులు మాత్రం పూర్తి చేసుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వచ్చి మూడేళ్లు పూర్తయిన ప్రాజెక్టుల గురించి పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేసి ఈ ప్రాంత రైతంగానికి సాగునీరు తాగునీరు అందించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జాగిరి సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్, సిపిఐ నాయకులు కోయ్యడ కొమురయ్య, పొదిల కుమారస్వామి గూడ పద్మ అయిలేని మల్లారెడ్డి, పిట్టల మొగులయ్య పిట్టల బాలయ్య, కందుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భూ సరిహద్దుల స్పష్టమైన గుర్తింపునకు రీసర్వే దోహదం

**-అదనపు కలెక్టర్ హరిప్రియ**



మహబూబ్‌నగర్ : చీకర్లపల్లి గ్రామంలో రీసర్వే పనుల పరిశీలన హన్వాడ మండలం చీకర్లపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే పనులను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివానితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ అశోక్, హన్వాడ తహశీల్దార్ పాల్గొన్నారు.

రీసర్వే పనుల పురోగతిని పరిశీలించిన అదనపు కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో రీసర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. భూముల కొలతలను కచ్చితంగా చేపట్టి, సరిహద్దులను స్పష్టంగా గుర్తించేందుకు ఆధునిక రోవర్ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు.

రీసర్వే పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు ల్యాండ్ పార్సెల్ మ్యాప్స్ (ఎల్‌పీఎంలు) అందజేస్తామని తెలిపారు. వీటి ద్వారా భూముల సరిహద్దులపై స్పష్టత ఏర్పడటంతో పాటు భవిష్యత్తులో భూ సరిహద్దులు, రెవెన్యూ రికార్డులకు సంబంధించిన వివాదాలను నివారించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

రీసర్వే కార్యక్రమాన్ని సజావుగా, సమర్థంగా పూర్తి చేసేందుకు గ్రామస్థులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్ హరిప్రియ విజ్ఞప్తి చేశారు.

# హలో మాల చలో నిజామాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం ఆలూర్ మండల మాల మహానాడు అధ్యక్షులు అగ్గు క్రాంతి ఆధ్వర్యంలో హలో మాల చలో నిజామాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల అక్టోబర్ 15 గురువారం రోజున ఉదయం 10 గంటలకు నిజామాబాదు లోని ఎన్టీఆర్ చౌరస్తాలో మాల మహానాడు నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు మాల ఉపకులాల రిజర్వేషన్ను 5 శాతం నుండి 8 శాతానికి. పెంచాలని మరియు రోస్టర్ పాయింట్లను సవరించి మాల ఉప కులాలకు 20 లోపు 2 రోస్టర్ పాయింట్లు కేటాయించాలని ప్రధాన డిమాండ్ గా పేర్కొన్నారు

ఈ ధర్నాకు పెద్ద మొత్తంలో మాలలు వచ్చి విజయవంతం



చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ పెండ ఉదయ్ అరుణ్ వెంకటేష్ హర్ష హరీష్ సురేష్ రంజిత్ సజన్ ప్రదీప్ బజ జాన్ బాల గంగాధర్ నరేందర్ అంబేద్కర్ రంజిత్ సందీప్ సంతోష్ సురేంద్ర ప్రణయ్ చోటు నిలెష్ గంగాధర్ పెద్ద ఎత్తున. గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# దసరా నవరోత్సవాల్లో పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**- ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించిన ప్రేమ కుమార్**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 14: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కైతలాపూర్ డివిజన్ ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన దసరా నవరోత్సవాల వేడుకల్లో జనసేన పార్టీ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. వినోద్ కుమార్ ఆహ్వానం మేరకు వేడుకలకు హాజరైన ఆయన అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ.. విజయదశమి పర్వదినం ప్రజల జీవితాల్లో నరికొత్త వెలుగులు నింపాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్,



వేముల మహేష్ రావు, స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంజీవయ్య నగర్‌లో కమాన్ ఏర్పాటుకు మార్గం సుగమం!

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): సంజీవయ్య నగర్ ప్రధాన రహదారిపై భారీ వాహనాల రాకపోకలతో తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలు, తరచూ దెబ్బతింటున్న మ్యాన్‌హోళ్ల సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. స్థానికుల విజ్ఞప్తిపై స్పందించిన ట్రాఫిక్ అధికారులు సోమవారం సంబంధిత ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రహదారిపై ఇనుప కడ్డీలతో కమాన్ ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన అనుమతుల జారీపై సానుకూలంగా స్పందించడంతో స్థానికుల్లో హర్షం వ్యక్తమైంది.

**- స్థానికుల విజ్ఞప్తికి స్పందించిన ట్రాఫిక్ అధికారులు**

**- క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎస్ఐ రమేష్**

**- ఉన్నతాధికారులతో చర్చించి ఎన్ఓసీ జారీ చేస్తామని హామీ**

**- భారీ వాహనాల రాకపోకల నియంత్రణతో ప్రమాదాల నివారణకు అవకాశం**

### భారీ వాహనాలతో స్థానికులకు ఇబ్బందులు

సంజీవయ్య నగర్, వాజ్‌పేయి నగర్, పద్మానగర్ ఫేజ్-2 ప్రాంతాల్లోని ప్రధాన రహదారిపై భారీ వాహనాల రాకపోకల కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి ఇరుకుగా ఉండటంతో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ రద్దీ పెరుగుతోంది. మరోవైపు భారీ వాహనాల రాకపోకలతో మ్యాన్‌హోళ్లు దెబ్బతినడం, తరచూ కుంగిపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ఫిర్యాదు పై స్పందించిన ట్రాఫిక్ అధికారులు

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ స్థానికులు ట్రాఫిక్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రధాన రహదారిపై భారీ వాహనాల ప్రవేశాన్ని నియంత్రించేందుకు ఇనుప కడ్డీలతో కమాన్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన ట్రాఫిక్ అధికారులు సోమవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ట్రాఫిక్ ఎస్ఐ రమేష్, ట్రాఫిక్ కానిస్టేబుల్ సంబంధిత ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.

### ఎన్ఓసీ జారీకి సానుకూల హామీ

క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించిన ఎస్ఐ రమేష్ కమాన్ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన అనుమతులు, నిబంధనల మేరకు ఎన్ఓసీ జారీ చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అధికారుల స్పందనతో కమాన్ ఏర్పాటు ప్రక్రియ ముందుకు సాగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ట్రాఫిక్ అధికారులకు స్థానికుల కృతజ్ఞతలు

ఈ పరిశీలనలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ డివిజన్, పద్మానగర్ ఫేజ్-2 అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, స్థానిక వాసులు రవికుమార్ యాదవ్, మేస్త్రీ శ్రీను, బన్నీ యాదవ్, కాశీ, వెంకటేష్ యాదవ్, కట్టా నాగబాబు తదితరులు పాల్గొన్నారు. సమస్యను పరిశీలించి సానుకూలంగా స్పందించిన ఎస్ఐ రమేష్‌కు, వెంటనే స్పందించి



అధికారులను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపించిన ట్రాఫిక్ సీఐకి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కమాన్ ఏర్పాటు పూర్తయితే భారీ వాహనాల రాకపోకలను నియంత్రించడంతోపాటు ట్రాఫిక్ సమస్యలు, మ్యాన్‌హోళ్ల నష్టాన్ని తగ్గించవచ్చని వారు ఆశిస్తున్నారు.

## మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో నాలుగో రోజు బతుకమ్మ వేడుకలు



మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం నాలుగో రోజు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కార్యాలయం, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ, మిషన్ భగీరథ, యువజన, క్రీడల శాఖ, ఉద్యానవన శాఖలకు చెందిన మహిళా ఉద్యోగినులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళా ఉద్యోగినులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

## సీఐ చంద్రశేఖర్ రెడ్డికి ఆలయ కమిటీ సన్మానం



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 13 ( విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని శ్రీ జంబి హనుమాన్ ఆలయానికి దసరా నవరాత్రుల ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఆలయ ప్రాంగణానికి పర్యవేక్షణ నిమిత్తం వచ్చిన ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి గారిని. జంబి హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా శాలువాతో సత్కరించారు.

## కోర్టు ఆవరణలో ఉచిత హెల్త్ క్యాంప్

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని కోర్టు ఆవరణలో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్జి శ్రీదేవి హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా జడ్జి శ్రీదేవి మాట్లాడుతూ మండల్ లీగల్ సర్వీస్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు ఈ ఉచిత హెల్త్ క్యాంప్ లో న్యాయవాదులు తో పాటు ఇతరులను సైతం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు ఇవ్వడం జరిగిందన్నారు ఉచిత హెల్త్ క్యాంప్ ను ప్రజలు వినియోగం చేసుకోవాలని జడ్జి శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## రాజరాజేశ్వర్ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.50 వేల విరాళం

**- ఆలయ కమిటీ అధ్యక్షుడు యాదగిరికి చెక్కు అందజేసిన బీఆర్ఎస్ నేత డి. అనిల్ రెడ్డి**



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 14: ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ కాలనీలో ఉన్న శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డి. అనిల్ రెడ్డి రూ. 50 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆలయ అభివృద్ధి కోసం రూ. 50 వేల చెక్కును ఆలయ కమిటీ అధ్యక్షుడు యాదగిరికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం పట్ల స్థానికులు, ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీధర్, మల్లేష్ గౌడ్, రమేష్, ఎద్ల సత్యనారాయణ, పి. శ్రీనివాస్ యాదవ్, సాయిబాబా, అమరేందర్ రెడ్డి, సుమన్, ఏడుకొండలు, వెంకట్ రాజవరపు, కావాలి పాండు, కృష్ణ, రాంబాబు, రామాచారితో పాటు టీమ్ అనిల్ రెడ్డి మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జయిని మహంకాళి నగర్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ నేత డి. అనిల్ రెడ్డి అభినందనలు**



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 14: ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డి. అనిల్ రెడ్డి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ నెల 11-10-2026న నిర్వహించిన కాలనీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, డి. అనిల్ రెడ్డి వారికి శాలువాలు కప్పి అభినందించారు.

ఈ ఎన్నికల్లో కాలనీ అధ్యక్షుడిగా వెంకట్ రాజవరపు, జనరల్ సెక్రటరీగా కావాలి పాండు, క్యాషియర్లుగా చాగంటి రేణుక, అశోక్ విజయం సాధించడంతో వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. నూతన కార్యవర్గ సభ్యులు కాలనీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని, కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీ నాయకులు కృష్ణ, రామాచారి, ఈశ్వర్, రమణ, రాంబాబుతో పాటు టీమ్ అనిల్ రెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్‌నగర్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు!

**- 290వ డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తల చేరిక**

**- కండువాలు కప్పి ఆహ్వానించిన నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి పలువురు నాయకులు, కార్యకర్తలు చేరారు. 290వ డివిజన్ పరిధిలోని సుభాష్‌నగర్‌కు చెందిన పలువురు బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషి పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు నూతన సభ్యులు తెలిపారు. స్థానిక ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

పలువురు నాయకులు, కార్యకర్తల చేరిక

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎం.డి. నదీమ్, ఎం.డి. తష్మీత్, ఎం.డి. రఫీక్, ఎం.డి. మునాఫ్, ఎం.డి. సమద్, ఎం.డి. షఫీ, ఎం.డి. ఉసాన్, ఎం.డి. ఇర్ఫాన్, ఎం.డి. ఆవేజ్, ఎం.డి. అజాస్ తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో 290వ డివిజన్ అధ్యక్షుడు ద్వారంపూడి నాగిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫ్ఫార్, వైస్ చైర్మన్ ఖైమ్ పాషా, సాయిబాబా నగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఎం.డి. యాసీమ్, ఎం.డి. జబ్బర్, షేక్ ఇర్ఫాన్, రవి, రాజు, ఎం.డి. కైఫ్‌తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలపై అవహగనా సదస్సు కల్పించిన ప్రాజెక్టు,కోఆర్డినేటర్,జాడే నవీన్

లింగాపూర్ అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో డయాసిస్ ఆఫ్ ఆదిలాబాద్ సొసైటీ స్వచ్ఛందసేవాసంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపైఅవహగణ సదస్సు కల్పించారు.ప్రాజెక్టు కో ఆర్డినేటర్ జాడే నవీన్ మంగళవారం ఈ సందర్భంగా మాట్లాడుతు గ్రామ కమిటీ సభ్యులకు అభివృద్ధి కమిటీ పనితీరు అలాగే ప్రభుత్వ పథకాల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించి డయాసిస్ ఆఫ్ ఆదిలాబాద్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ,రిషోర్స్ పర్సన్ లు కమిటీ సభ్యులకు పలు అంశాల పై అవహగనా కల్పించారు.అనంతరం వ్యవసాయఆదారితా ప్రభుత్వ పథకాలను కమిటీ ద్వారా వ్యక్తి గత గ్రామ అభివృద్ధి కమిటీల ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లోమండల,కో ఆర్డినేటర్,శేఖర్,సంతోష్,వివిధ గ్రామాలకు చెందిన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, అక్టోబర్ 13 విజన్ ఆంధ్ర : మండలంలోని చిన్న బుగ్గరాం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తానని హామీ ఇచ్చారు అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని, పల్లెలన్నీ స్వర్ణయుగాన్ని తలపించేలా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపట్టిందని గుర్తుచేశారు.గ్రామ పంచాయతీ భవనం గ్రామ పరిపాలనకు కేంద్రంగా నిలుస్తుందని, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ



సజన్ రాథోడ్.సురేందర్. జాహిర్.స్థానిక సర్పంచ్ ఉజ్వల జాదవ్. సుజాత ఉప సర్పంచ్.గ్రామా కార్యదర్శి చత్రునాయక్. మాజీ సర్పంచ్ విలాష్. మాజీ ఉప సర్పంచ్ వసత్ రావు. జాదవ్ మాయచంద్. జాదవ్ రూప్ చంద్. ఆడే రోహిదష్. సోమేశ్ పవార్. కేతావత్. మోహన్. కేతావత్ రాజు. కేతావత్. ధరసింగ్.గ్రామా పంచాయతీ వార్డ్ సభ్యులు ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ లో 9 ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం – ఎక్సైజ్ శాఖ

లిఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన (09) ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు.

ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.16.10.2026 శుక్రవారంలి నాడు ఆదిలాబాద్ ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ వేలం పాట నిర్వహించబడుతుందనీ తెలిపారు.

ఆసక్తి గల వారు ప్రభుత్వం నిర్దేశించిన ధరావతు సొమ్మును చెల్లించి బహిరంగ వేలం పాటలో పాల్గొనవచ్చని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు.

# ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా.. అభివృద్ధే నా లక్ష్యం

- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌కు ఆహ్వానాలు, వినతులు
- మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు
- నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మంగళవారం నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను అందజేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం, స్థానిక అవసరాలపై పలు వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. గత పన్నెండేళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలతోనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.



రానున్న రోజుల్లోనూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు అందించిన ఆహ్వానాలు, వినతులపై సానుకూలంగా స్పందిస్తూ, ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ నియోజకవర్గ ప్రగతికి కట్టుబడి పనిచేస్తానని ఆయన వెల్లడించారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో అండ

### మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా రూరల్, అర్బన్ ప్రాంతాలకు చెందిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని 49 వార్డులకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండారి అనూష సతీష్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో అభినందనీయమని అన్నారు. ఆడపిల్లల వివాహం ప్రతి కుటుంబానికి ముఖ్యమైన ఘట్టమని, అలాంటి



సమయంలో ఆర్థికంగా అండగా నిలుస్తూ కుటుంబాలకు భరోసా కల్పించడం ఈ పథకాల ప్రత్యేకత అని పేర్కొన్నారు. వివాహ ఖర్చుల భారం పేద కుటుంబాలపై తగ్గించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరడం సంతోషకరమని ఆమె అన్నారు. కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరడం ప్రజా సంక్షేమానికి నిదర్శనమని పేర్కొన్నారు. పేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి, ఆడపిల్లల వివాహాలకు తోడ్పాటు అందిస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతోమంది కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని కొనియాడారు. ప్రజలకు మేలు చేసే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమని బండారి అనూష సతీష్ తెలిపారు.



# తెలంగాణ జాగృతి అధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## -ఆటపాటలతో బతుకమ్మ ఆడిన మహిళలు

నిజామాబాద్ అక్టోబర్ 13:( విజన్ ఆంధ్ర) : తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి. తొమ్మిది రోజులు బతుకమ్మ సంబరాలు ఉట్టిపడేలా మహిళలు బతుకమ్మని పేర్చి ఆటపాటలతో అబ్బురపరిచారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మానుకోట సనిత,రాష్ట్ర మహిళా కార్యదర్శి దొండి స్వర్ణలత, జిల్లా అధ్యక్షులు అవంతి కుమార్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ బతుకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా మాజీ ముఖ్యమంత్రి వియ్యంకుడు, రాష్ట్ర నాయకుడు,కవిత మామ రామ్ కిషన్ రావు సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మానుకోట సనీత మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలను జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణకు ప్రతిబింబంగా నిలిచిన బతుకమ్మ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితకే దక్కిందని కొనియాడారు.ప్రతి ఏడాది మాదిరిగానే నవరాత్రులలో బతుకమ్మ



సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది కూడా కవిత ఆదేశాల మేరకు బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామని ప్రత్యేకంగా మహిళలు హాజరై బతుకమ్మ సంబరాలలో అత్యధికంగా పాల్గొని సంబరాలలో కొత్త ఊపును తెచ్చారు.అనంతరము బతుకమ్మ సంబరాలు ఆడిన మహిళలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సంబరాలలో తెలంగాణ జాగృతి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ భరద్వాజ్, మోహిక రెడ్డి, రేఖ శోభా,సునీత,రజిని,స్వర్ణ చిన్న గౌడ్, మట్టు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సుల్తాన్‌పూర్, అక్టోబర్ 13: సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్‌లోని జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో "బతుకమ్మ అండ్ ఇంజినీరింగ్ స్టూడెంట్ లైఫ్ -- ఫ్రమ్ ఫ్లవర్స్ టు ఫ్యూచర్" అనే వినూత్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. విశ్వనాథ్ రాజు మాట్లాడుతూ బతుకమ్మలో ప్రతి పువ్వుకు ప్రత్యేకత ఉన్నట్లే ప్రతి విద్యార్థిలో ప్రత్యేక ప్రతిభ ఉంటుందని తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులు టీమ్‌వర్క్, నాయకత్వం, సాంకేతిక నైపుణ్యాలతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వై. రాఘవేంద్ర రావు, మెకానికల్ విభాగాధిపతి డా. ఎం. శైలజ, ఈఈఈ విభాగాధిపతి వి.బి. శాలిని, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ అస్వస్థత -- పరిస్థితి విషమం

?సారంగాపూర్ అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : మండలంలోని సాయి నగర్ తండాకు చెందిన ఆడే సరళ భాయ్ (55) మంగళవారం మధ్యాహ్నం 1:00 గంటలకు ఇంట్లో పురుగుల మందు తాగి అస్వస్థతకు గురయ్యారు. 108 అంబులెన్స్ పైలట్ జ్ఞానేశ్వర్ బాధితురాలను వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది.

# గజ్వేల్‌లో దేవి నవరాత్రుల శోభ

- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి
- మాజీ చైర్మన్ కుటుంబం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ
- ఉత్సవాల్లో కౌన్సిలర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు

గజ్వేల్, 13 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) :సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాలలో కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సారిక శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి దివ్యమైన దయతో, ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.సి. సంతోష్ మాట్లాడుతూ అన్నదానమే అత్యుత్తమమైన దానమని అభివర్ణించారు. ప్రతి సంవత్సరం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంతోషిమాత ఆలయంలో విశేష పూజలు నిర్వహించి, తమ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఒకరోజు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోందని, ఈ సేవను



ప్రతి ఏటా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, బ్రాహ్మణపల్లి బిక్షపతి, కొమురవెల్లి ప్రవీణ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో ఆయుధాలతో వీడియోలు

- వైరల్ అయిన వీడియోపై స్పందించిన మావల పోలీసులు
- కేసు నమోదు చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్న మావల పోలీసులు
- వివరాలు వెల్లడించిన మావల ఇన్స్పెక్టర్ బి డి ప్రేమ్ కుమార్



ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): సోషల్ మీడియాలో ఆయుధాలతో వీడియోలు చిత్రీకరించి పోస్టు చేస్తూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని మావల ఎస్హెచ్ఓ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 11వ తేదీన కేఆర్కే కాలనీ, కరీం చికెన్ సెంటర్ సమీపంలో కొందరు వ్యక్తులు కత్తులు, ఆయుధాలతో వీడియోలు చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు మావల ఎస్ఐ కె. రాజశేఖర్ రెడ్డి సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో మోహితే వికాస్ (28), బండి శశాంక్ (23) తమ స్నేహితులైన గైక్వాడ్ లవ్, వంశీ, షెల్కే సందీప్‌లతో కలిసి ఆయుధాలతో వీడియోలు చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ప్రజల్లో భయాన్ని సృష్టించాలనే ఉద్దేశంతో కత్తులు, కత్తుల్లాంటి ఆయుధాలతో వీడియోలు రూపొందించినట్లు విచారణలో వెల్లడైంది. బండి శశాంక్ మోటార్ సైకిల్ విడిభాగాలతో తయారు చేసిన ఆయుధాన్ని ఉపయోగించినట్లు తెలిపాడు. ఆ ఆయుధాన్ని 15 రోజుల క్రితమే గుర్తుతెలియని వ్యక్తికి విక్రయించినట్లు పేర్కొన్నాడు. సోషల్ మీడియాలో వీడియో వైరల్ కావడంతో పోలీసులు స్పందించి విచారణ చేపట్టారు. వీడియో పోస్టు చేసిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై మావల పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 695/2026, ఆయుధాల చట్టం సెక్షన్ 4 ఆర్/ డబ్ల్యూ 25(2 బి)(బి) కింద కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలి. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ఆయుధాలను ప్రదర్శించడం, వాటితో వీడియోలు చిత్రీకరించి ప్రచారం చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని మావల ఎస్హెచ్ఓ బి.డి. ప్రేమ్ కుమార్ హెచ్చరించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో మూడవరోజు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం

అచ్చంపేట అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : అచ్చంపేట పట్టణంలో శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ రోజు పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో గణపతికి, శివునికి, అమ్మవారికి ఘనంగా పూజలు చేశారు. హోమంలో పాల్గొన్నారు. శివునికి పంచామృతంతో అభిషేకం చేశారు. అమ్మవారికి అన్నంతో పూర్ణ కుంభాభిషేకం చేశారు. మహిళ సంఘం అధ్యక్షురాలు పులిజాల కల్యాణి ఆధ్వర్యంలో సరస్వతి దేవాలయంలో మహిళలు కుంకుమార్చన చేశారు, బతుకమ్మలు, కోలాటాలు ఆడారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో శివాలయ అధ్యక్షులు దాసు నాగరాజు, పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, చిలువేరు ధనరాజ్, కర్నాటి రాములు మహిళ సంఘం అధ్యక్షురాలు పులిజాల కల్యాణి, చిలువేరు శ్రావణి, కోట ప్రశాంతి మరియు సభ్యులు పాల్గొన్నారు

## కీర్గుల్ కె గ్రామంలో వైభవంగా అన్నపూర్ణ మాత దివ్య దర్శనం

బాసర : అక్టోబర్ 13 : విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని కీర్గుల్ కె గ్రామంలో అన్నపూర్ణ మాత దివ్య దర్శనంతో భక్తులలో భక్తిభావం వెల్లివిరిసింది. గ్రామంలో కొలువుదీరిన అమ్మవారిని అన్నపూర్ణ మాత రూపంలో వివిధ రకాల పుష్పాలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారి దివ్య రూపాన్ని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. గ్రామంలోని వీధులను తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అన్నపూర్ణ మాత కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని భక్తులు ప్రార్థించారు. అమ్మవారి దివ్య దర్శనం తమకు మనశ్శాంతిని కలిగించిందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రాజెక్టుల భూసేకరణ, రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : జిల్లాలో చేపడుతున్న జాతీయ రహదారులు, రైల్వే లైన్ల డబ్లింగ్, నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయడంతోపాటు, భూ భారతి, మీ సేవ ద్వారా వచ్చిన పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భారత్‌మాల జాతీయ రహదారుల భూసేకరణ, రైల్వే లైన్ డబ్లింగ్, నీటిపారుదల ప్రాజెక్టులు, భూ భారతి, మీ సేవ దరఖాస్తులు, కుటుంబ సభ్యుల ధ్రువపత్రాల జారీ తదితర అంశాలను మండలాల వారీగా సమీక్షించారు.

భారత్‌మాల జాతీయ రహదారి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, భూముల స్వాధీన ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. భూముల స్వాధీనానికి సంబంధించిన వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, గుర్తించాల్సిన లబ్ధిదారులు, అందుబాటులో లేని భూయజమానుల వివరాలను సేకరించి తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రైల్వే లైన్ డబ్లింగ్‌కు అవసరమైన భూముల సేకరణను వేగవంతం చేయాలని, రెవెన్యూ, రైల్వే అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కోయిల్‌సాగర్, రాజీవ్ భీమా, లక్ష్మీదేవిపల్లి తదితర నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

భూ భారతి కింద పెండింగ్‌లో ఉన్న కేసులు, 60 రోజులకు మించి పరిష్కారం కాని దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితి, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన అర్జీలు, వాటి పరిష్కార పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని సూచించారు.

మీ సేవలో పెండింగ్‌లో ఉన్న కుటుంబ సభ్యుల ధ్రువపత్రాలు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు తదితర దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా నిర్ణీత సమయంలో సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, ఆర్డీఓ నవీన్, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, నూతనంగా నియమితులైన భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎ. యాదగిరి, భూమి రికార్డులు, సర్వే విభాగం ఏడీ అశోక్, జిల్లా గృహనిర్మాణ శాఖ పీడీ ఉపేందర్, తహసీల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌లో బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (౹౼౹) మహబూబ్‌నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బతుకమ్మ పండుగ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ప్రకృతి పండుగ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు బతుకమ్మ పండుగ ప్రతిబింబమని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, ౹౼౹ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి బైకాని బాలు యాదవ్, అసోసియేట్



అధ్యక్షుడు యాదగిరి, ఉపాధ్యక్షుడు తానాజీ, జాయింట్ సెక్రటరీ నరేష్, మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్‌లో ఘనంగా ఎల్.కే.ఆర్ బతుకమ్మ సంబరాలు -2026

### - మహిళల ఆటపాటలు, కోలాటాలతో పండుగ శోభ.. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సతీమణి అర్చన

జుక్కల్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జుక్కల్ మండల కేంద్రంలోని గుందూరు రోడ్డులో మంగళవారం ఎల్.కే.ఆర్ బతుకమ్మ సంబరాలు--2026 ఘనంగా నిర్వహించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ వస్త్రధారణలో వచ్చిన మహిళలు, బతుకమ్మ పాటలు, కోలాటాలు, నృత్యాలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది. మహిళలు బతుకమ్మల చుట్టూ వలయాకారంగా చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. దీంతో జుక్కల్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

#### మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన అర్చన

ఈ వేడుకల్లో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సతీమణి తోట అర్చన ప్రత్యేకంగా పాల్గొన్నారు. నియోజకవర్గంలోని మహిళలతో ఆత్మీయంగా మమేకమైన ఆమె, వారితో కలిసి బతుకమ్మను పేర్చడంతో పాటు పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాల్లో పాల్గొన్నారు. మహిళలతో కలిసి పండుగ సంబరాల్లో భాగస్వామ్యం కావడంతో కార్యక్రమంలో మరింత సందడి నెలకొంది.

#### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యం

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతిపై ప్రజలకున్న ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుంది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పండుగ ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం ద్వారా ప్రజలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పారు.

ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి మహిళలు తరలివచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. పూల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మ వేడుకలు మహిళల మధ్య ఐక్యతను, ఆత్మీయతను ప్రతిబింబించాయి.

సంప్రదాయ పాటలు, ఆటపాటలు, రంగురంగుల బతుకమ్మల నడుమ సాగిన ఈ వేడుకలతో జుక్కల్ ప్రాంతం పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు బతుకమ్మ పండుగ ప్రాధాన్యతను మరోసారి చాటుతూ ఎల్.కే.ఆర్ బతుకమ్మ సంబరాలు--



2026 ముగిశాయి.

# జమ్లా తాండ భూమి విక్రయంపై ఆరోపణలు అవాస్తవం

## - మా భూమిని మేమే విక్రయించాం.. ఆధారాలుంటే చూపించండి



సిర్గాపూర్ విజన్ ఆంధ్ర -- అక్టోబర్ 14 : సిర్గాపూర్ మండలం జమ్లా తాండలో భూమి విక్రయానికి సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని సంబంధిత భూమి విక్రయదారులు తెలిపారు. జమ్లా తాండ పరిధిలోని సర్వే నంబర్లు 199, 220, 221, 233లో ఉన్న మొత్తం 21 ఎకరాల భూమి అబ్దుల్ రషీద్ తండ్రి జానేమియా కుటుంబానికి చెందిన ఎనిమిది మంది అన్నదమ్ముల పేర్లపై ఉందని పేర్కొన్నారు.తమ వ్యక్తిగత అవసరాల నిమిత్తం సుశీల, రమేష్ చవాన్‌తో పాటు వారికి సన్నిహితులైన మరో ఏడుగురికి తామే భూమిని విక్రయించినట్లు వెల్లడించారు. ఈ విక్రయంపై తాండకు చెందిన తుకారం, సర్పంచ్, విశ్వనాథ్ సామాజిక మాధ్యమాల్లో చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు.భూమిని తామే స్వయంగా విక్రయించామని, విక్రయంలో అక్రమాలు జరిగినట్లు ఆధారాలు ఉంటే చూపించాలని సవాల్ చేశారు. తమ వద్ద ఉన్న వివరాలు, ఆధారాల ఆధారంగా ఈ వ్యవహారంపై సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# ఘనంగా మాజీ స్పీకర్ మండలి ప్రతిపక్షనేత సిరికొండ' జన్మదిన వేడుకలు.



రేగొండ /కొత్తపల్లి గోరి (అక్టోబర్ 13) విజన్ ఆంధ్ర..బీఆర్ఎస్ సియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు మంగళవారం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో రేగొండ మాజీ వీబా ఈర్ల సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది..
ఈ సందర్భంగా ఈర్ల సదానందం మాట్లాడుతూ
తెలంగాణ రాజకీయాల్లో విశిష్టమైన గుర్తింపుపొందిన నాయకులు, తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, ప్రజాసేవకు అంకితమైన నాయకులు సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ రాష్ట్ర రాజకీయ ప్రస్థానంలోనూ తనదైన పాత్ర పోషించిన మధుసూదనాచారి ప్రజాజీవితంలో ప్రత్యేక గుర్తింపు పొందారని ఎమ్మెల్యే గా, శాసనసభ స్పీకర్గా ఆయన అందించిన సేవలు తెలంగాణ రాజకీయ చరిత్రలో ప్రస్తావించదగినవని. ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటూ, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ,తెలంగాణ అభివృద్ధి కోసం మరింతగా సేవలందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు..
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్, దండెబోయిన. సంతోష్, మంతెన మహేందర్,ఆవాల బుచ్చారావు,లెంకలపెల్లిసంతోష్,కాశబోయినసంతోష్,ఎడ్ల రాజ్ కుమార్, రఘుపాల వీరన్న, బొమ్మకంటి శ్రీను, ఒంటేరు శివ, జూపాక మహేందర్,బొమ్మకంటి అరవింద్, గడ్డం లింగయ్య, గడ్డం సారంగపాణి తదితరులు పాల్గొన్నారు..

# బతుకమ్మ టెండర్లలో జరిగిన అవినీతిపై ఏఈని సస్పెండ్ చేయాలి!

## - బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ నిర్వహించిన బతుకమ్మ టెండర్లు 12 లక్షల 50 వేలుగా మున్సిపల్ ఏఈ ఇట్టి ధరల ప్రతిపాదన చేయడం జరిగిందని, టెండర్లలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లేని రేట్లు ఇట్టి టెండర్లలో వివిధ పనులకు అత్యధికంగా పెంచి 12 లక్షల 50 వేల రూపాయలకు పెంచి నిర్వహించారన్నారు.దీనికి మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు కమిషనర్ ఆమోదం తెలిపాలని, ఎక్కడ లేని రేట్లు ఇక్కడ వేసి హుస్నాబాద్ ప్రజల పండు రూపంలో కట్టిన ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.ఈ టెండర్ లో మటన్ ,మందుకు ఆరు లక్షలు అనధికారికంగా కేటాయించడం జరిగిందని ఆరోపించారు.ఇంటి బిల్లులు నల్ల బిల్లులు ముక్కు పిండి వసూలు చేస్తూ ప్రజల సొమ్ము వృధాగా ఎందుకు ఖర్చు చేస్తున్నారని బిఎస్పి పార్టీ పక్షాన ప్రశ్నించారు.ఈ అవినీతిలో విచారణ జరపాలని చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ ఏఈ ని సస్పెండ్ చేయాలని అధికారులను కోరారు. మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై చర్యలు చేపట్టాలని కోరారు.అదేవిధంగా అన్ని పార్టీలు కలిసి రాష్ట్ర మున్సిపల్ సెక్రెటరీకు ఫిర్యాదు చేస్తామన్నారు.ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు మారపల్లి సుధాకర్, వేల్పుల రాజు, ఎలగందుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



బెల్లంపల్లి అక్టోబర్ 13 విజన్ ఆంధ్ర : గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీకి నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన స్థల సేకరణపై మండల తహసిల్దార్, అధికారులతో సమీక్షించి స్థల సమస్యను పరిష్కరించారు. గ్రామంలో నిర్మించిన కల్వర్టును, అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పచ్చదనం పెంపొందించడం, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు.
ఈ పర్యటనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రేణుకుంట్ల మహేందర్, మండల పంచాయతీ అధికారి కృష్ణవేణి, సర్పంచులు దాడి నగేష్, వంగ రాములు, సాగర్ల లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం..

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13 ( విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగి నుంచి డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యక్తిపై తలమడుగు పోలీసులు కేసు నమోదు చేశారు.
వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్ జిల్లా ముప్కల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన తౌకాల శివకిరణ్ తన తండ్రికి ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో హెర్నియా ఆపరేషన్ చేయించే సమయంలో భరంపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీక్ పరిచయమయ్యాడు. తాను కలెక్టరేట్‌లో పనిచేస్తున్నానని, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించగలనని నమ్మబలికాడు. ఫిర్యాదిదారుడు బీకామ్ చదివినట్లు తెలుసుకొని, వైద్య ఆరోగ్య శాఖలో డ్రగ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చాడు. ఈ క్రమంలో ఉద్యోగం ఇప్పించేందుకు ప్రాసెసింగ్ ఖర్చులు, ఉన్నతాధికారులకు చెల్లింపుల పేరుతో రూ.80,000 డిమాండ్ చేశాడు. అతని మాటలు నమ్మిన శివకిరణ్ 24-08-2026న భరంపూర్ గ్రామానికి వెళ్లి రూ.27,000 నగదుగా చెల్లించగా, మరో రూ.3,000ను రఫీక్ సూచన మేరకు ప్రశాంత్ అనే వ్యక్తికి ఫోన్‌పే ద్వారా పంపించాడు. మొత్తం రూ.30,000 చెల్లించినప్పటికీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో పాటు, డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా స్పందించకుండా ఫిర్యాదిదారుడి ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేశాడు.
దీంతో బాధితుడు 30 సెప్టెంబర్ న తలమడుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని పోలీసులు సూచించారు.
నిందితుడి వివరాలు: 1. ఎం.డి. రఫీక్ ఏ మహమ్మద్ రఫీక్ (42), తండ్రి మహమ్మద్ హనీఫ్, భరంపూర్ గ్రామం, తలమడుగు మండలం, ఆదిలాబాద్ జిల్లా. రెవెన్యూ శాఖలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తూ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నాడు.
కేసు వివరాలు: క్రైమ్ నంబర్ 205/2026, సెక్షన్లు 318(4), 316(5) బి ఎన్ ఎస్ నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

# చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

సారంగాపూర్ అక్టోబర్ 13 (విజన్ ఆంధ్): గండి రామన్న పార్క్ వద్ద దని గ్రామానికి చెందిన కొత్తోళ్ల సాయిలు (52) అనే వ్యక్తి శవమై కనిపించాడు. ఏఎస్ఐ వసంత్ సంఘటనా స్థలానికి వెళ్లి విచారించగా, మృతుడు గత నాలుగు ఏళ్లుగా మద్యానికి బానిసై కుటుంబానికి దూరంగా నిర్మల్‌లో ఉంటున్నట్లు తేలింది. ఒంటరితనంతో మనస్తాపం చెంది వారం రోజుల క్రితం పార్క్ ముందర గుట్టపై చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. మృతుని భార్య గోదావరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# ప్రమాదానికి గురైన కార్మికున్ని ఆదుకున్న తెలం గాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి

జన్నారం, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : దుబాయ్ లో ప్రమాదనికి గురైన కార్మి కున్ని తెలంగాణ గల్ఫ్ కార్మి కుల సంక్షేమ సమితి సభ్యులు ఆదుకుని ఆ ర్థిక సాయం చేశారు. మంగళవారం రోజున తెలం గాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవ స్థాపక అధ్యక్షుడు జన్నారం మండలవాసి కల్లెడ భూమ య్య చరవాని ధ్వారా మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రా మానికి చెందిన గుప మణికంఠ అనే గల్ఫ్ కార్మి కుడు దుబాయ్ లోని ఒక కంపెనీలో బైక్ డెలివరీ బాయ్ గా పని చేస్తూ గత నెల 26న యాక్సి డెంట్ జరిగి ఎడమ చెయ్యి కీలు, వెముక విరిగింది. మం చి వైద్యం కోసం ఇండియా వెళ్దామని టికెట్ కొను క్కొ ని విమానాశ్రయానికి వెళ్లా గా యాక్సిడెంట్ కేసులో త ప్పు మణికంఠది అవడం కా రణంగా పోలీసులు కేసు న మోదు చేసి ట్రావెల్ బ్యాన్ (ప్రయాణ నిషేధం) విధిం చారు. ఈ విషయం అక్కడే ఉన్న అతని అన్న విజయ్ ద్వారా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి దృష్టికి రావడంతో వెంటనే హాస్పిటల్ కు వెళ్లి మణికంఠ పనిచేసిన కంపెనీ వారితో మాట్లాడి ఇన్సూరెన్స్ సా యంతో వెముక సర్జరీ చే యించినట్లు తెలిపారు. అ తనికి విశ్రాంతి అవసరం అ ని డాక్టర్ సలహా మేరకు ట్రా వెల్ బ్యాన్ తీసివేయడం కోసం ఇటు పోలీస్ స్టేషన్, వారి కంపెనీ యజమాన్యం మరియు కోర్టులకు పలుమార్లు వెళ్లి మాట్లాడి ట్రావెల్ బ్యాన్ మరియు కేసును ఎలాంటి రుసుము లేకుండా తీసి వేయించి మరియు ఇండియాకు రావటానికి విమాన టికెట్ కోసం 800 దరమ్స్ 20 వేల పైన మా సంస్థ సభ్యుల స హకారంతో ఇచ్చి ఇండియా కు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రక్రియ ఘట్టం లో నాతోపాటు రాష్ట్ర ప్రధా న కార్యదర్శి మమ్మద్ అలీ మ్, కడెం మం డల ఇంచార్జ్ ధర్మాజీ సత్త న్న, బార్ దుబా య్ కోఆర్డి టర్ కునారపు ర మేష్, కల్లె డ నరసయ్య, మేడి రామ న్న గుమ్ముల మల్లయ్య సంగిపు నంబ య్య, కోంఢ్ర కిష్టయ్య, తిరు పతిలు సహకరించడం జరి గిందని భూమయ్య తెలిపారు



# ఏటిగడ్డ కిష్టాపూర్‌లో ఘనంగా ఎల్లమ్మ తల్లి నంద ప్రతిష్ఠ మహోత్సవం

- తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి రావాలి
- అధికారంలోకి రాగానే ఘనంగా మొక్కులు చెల్లిస్తాం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన టిఆర్ఎస్ నాయకులు



గజ్వేల్, 13 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు ఏటిగడ్డ కిష్టాపూర్‌లో ఘనంగా నిర్వహించిన ఎల్లమ్మ తల్లి నంద ప్రతిష్ట మహోత్సవంలో మంగళవారం రోజున తెలంగాణ రక్షణ సేన నాయకులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ కొట్టాల యాదగిరి, కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ పగడాల శ్రావణి కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి రావాలని, కవితక్క ముఖ్యమంత్రి కావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు చెప్పారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మవారికి ఘనంగా మొక్కులు చెల్లిస్తామని, తల్లి దీవెనలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎడ్ల నర్సింలు, పట్టణ యువజన నాయకులు కూరాకుల శ్రీకాంత్, 7వ అధ్యక్షులు కుమార్, 8వ వార్డు అధ్యక్షులు మధు, చందు, నర్సింలు, మధు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ ఏఎన్ఎంలకు అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్ సూచన



నార్నూర్, అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర ): గ్రామస్థాయిలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులకు సమాచారం అందించాలని ఏజెన్సీ అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ సూచించారు. మంగళవారం నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది వివరాలు, రోగుల పరిస్థితి తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఆశా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. గ్రామాల్లో జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, అనారోగ్య లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారికి ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకురావాలని సూచించారు. గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఓ జితేందర్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ సంజయ్ ఆడే, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పగటిపూటా దోమల పోటు..

- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ నివాసితుల తీవ్ర అవస్థలు
- అధికారుల అలసత్వంపై స్థానికుల ఆగ్రహం



గజ్వేల్, 13 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో దోమల బెడద తీవ్రస్థాయికి చేరడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వార్డుల్లో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదని స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం వేళల్లోనే కాకుండా పగటిపూట కూడా దోమల ఉధృతి తట్టుకోలేక ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. దోమల నివారణకు మున్సిపాలిటీ వద్ద అందుబాటులో ఉన్న ఫాగింగ్ యంత్రాలను మరియు స్ప్రేయింగ్ పరికరాలను అసలు ఎందుకు ఉపయోగించడం లేదని పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల దోమల సంతతి రోజురోజుకూ పెరుగుతోందని మండిపడుతున్నారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల దోమల బెడద తోడై డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి తీవ్రమైన విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల ఆరోగ్య పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోందని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి అన్ని వార్డుల్లో నిరంతరం ఫాగింగ్ చేపట్టాలని, మురికి కాలువల్లో దోమల నివారణ మందులు స్ప్రే చేయించాలని కోరుతున్నారు. అలాగే తమ వార్డు పరిధిలోని సమస్యలను పరిష్కరించి, ప్రాణనష్టం జరగకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా వార్డు కౌన్సిలర్లను స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.



# గుండాల సర్పంచిగా చంద్రకాంత్ ప్రమాణ స్వీకారం

## - ఉపసర్పంచిగా మడావి యాదవ్‌రావు ఏకగ్రీవ ఎన్నిక

నార్నూర్, అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర ): మండలంలోని గుండాల గ్రామ పంచాయతీ నూతన సర్పంచిగా బి. చంద్రకాంత్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఉపసర్పంచిగా మడావి యాదవ్‌రావును వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో సర్పంచిగా ఎన్నికైన రాథోడ్ సురేశ్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆయనను సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టింది.గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రాధాన్యమివ్వడంతో పాటు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలని స్థానికులు ఆశిస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లారావు, పంచాయతీ కార్యదర్శి మోతీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల జ్యాప్తిలో ఆలస్యం ఉండకూడదు

## –ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జెడ్పీ హాల్‌లో నిర్వహించిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకం ప్రయోజనాలు లబ్ధిదారులకు సకాలంలో అందాలని, దరఖాస్తులను పరిశీలించి వారం రోజుల్లోనే చెక్కులు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పథకాల అమలులో అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ముఖ్యంగా తహసీల్దార్లు చొరవ చూపాలన్నారు. మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ అర్బన్ (166), రూరల్ (45), మావల (10) మండలాలకు చెందిన మొత్తం 221 మంది లబ్ధిదారులు ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి చెక్కులను అందుకున్నారు. ప్రభుత్వ ఆర్థిక సహాయం సకాలంలో అందినప్పుడే పథకానికి నిజమైన ప్రతిఫలం దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.



# కోలన్ హనుమంత్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 290వ డివిజన్, సుభాష్ నగర్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ చేస్తున్న కృషికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఎం.డి. నదీమ్, ఎం.డి. తమ్జిత్, ఎం.డి. రఫీక్, ఎం.డి. మునాఫ్, ఎం.డి. సమద్, ఎం.డి. షఫీ, ఎం.డి. ఉసాన్, ఎం.డి. ఇర్ఫాన్, ఎం.డి. ఆవేజ్, ఎం.డి. అజాస్ తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో 290వ డివిజన్ అధ్యక్షులు ద్వారంపూడి నాగిరెడ్డి,




కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫ్ఫార్, వైస్ చైర్మన్ ఖైమ్ పాషా, సాయిబాబా నగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.డి. యాసీమ్, ఎం.డి. జబ్బర్, షేక్ ఇర్ఫాన్, రవి, రాజు, ఎం.డి. కైఫ్ తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఐటీ టవర్ ప్రారంభంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

## - మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి జోగు రామన్న నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఐటీ టవర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జిల్లాలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తుచేసుకున్నారు.

ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ.. స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు ఎకరాల స్థలంలో రూ.40 కోట్ల వ్యయంతో ఐటీ టవర్ నిర్మాణాన్ని పూర్తి చేసిందని తెలిపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దీని ప్రారంభం, కార్యకలాపాల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కేవలం కమిషన్ల వచ్చే ప్రాజెక్టులకే పరిమితం కాకుండా, నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం ఐటీ టవర్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఈ టవర్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సుమారు రెండు వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు ఐటీ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. దశాబ్ది ఉత్సవాల ద్వారా గత ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తామని, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, ఫ్లోర్ లీడర్ వెనగంటి ప్రకాష్, యాసం నర్సింగరావు, మెట్టు ప్రహ్లాద్, చందాల రాజన్న, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బాణాసంచా దుకాణాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

## హుస్నాబాద్ ఏసిపి సదానందం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 13: దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు తప్పనిసరిగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి ముందస్తు అనుమతి మరియు లైసెన్స్ పొందాలని హుస్నాబాద్ ఏసీపీ సదానందం స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం రోజున మాట్లాడుతూ తాత్కాలిక బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు సంబంధించిన దరఖాస్తు ఫారములను అక్టోబర్ 20వ తేదీలోపు సిపి కార్యాలయంలో సమర్పించాలన్నారు.దరఖాస్తులో దుకాణం ఏర్పాటు చేసే స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను స్పష్టంగా పేర్కొనాలని,బాణాసంచా విక్రేతలు నిర్దేశిత అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలన్నారు.ప్రాథమిక అగ్నిమాపక పరికరాలను దుకాణాల వద్ద అందుబాటులో ఉంచాలని,నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా ఏర్పాటు చేసే అనధికార బాణాసంచా దుకాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఏసిపి సదానందం తెలియజేశారు.శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రమాదాల నివారణకు ప్రజలు, వ్యాపారులు మరియు వేడుకల నిర్వాహకులు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఏసిపి కోరారు.

# సాదుల నగర్ నుండి ఏడుపాయల దుర్గ భవాని అమ్మవారి దగ్గరికి పాదయాత్రగా బయలుదేరిన దుర్గ భవాని భక్తులు

విజన్ ఆంధ్ర హత్నూర : మండల పరిధిలోని సాధుల నగర్ దుర్గ భవాని మాత భక్తులు అమ్మవారి మాలదర్శించి ఏడుపాయల అమ్మవారి దగ్గరికి పాదయాత్రగా బయలుదేరారు ఈ సందర్భంగా దుర్గ భవాని మాత భక్తులు మాట్లాడుతూ సదుల నగర్ నుండి ఏడుపాయల అమ్మవారి దగ్గరికి ఉదయం పాదయాత్రగా బయలుదేరి వచ్చి అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు అమ్మవారు అందరిని చల్లగా చూడాలని వారు అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో సాధు నగర్ దుర్గ భవాని మాత భక్తులు పాల్గొన్నారు

